# 17

# తప్పిపోయిన పరిశుద్ధులను మళ్లించుట ఎట్లు? (5:19, 20)

సుమారు ఒక సంవత్సరము క్రితం, నేను నా భార్య మాలియా మాకప్పగించబడిన ఒక ముఖ్యమైన పని నిమిత్తము ఫామింగ్‌టన్ సంఘానికి పరుగెత్తాల్సిన అవసరం వచ్చింది. మాకప్పగించబడిన పనిలో మాకు కాస్త అనుకూమైన స్వేచ్ఛ కలగడానికి డోరిస్ లేవిస్ అనే ఆ సంఘములోని స్త్రీ మా పిల్లలను కొద్దిసేపు తనతో కూడ ఉంచుకొనుటకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చింది. మేము మా పిల్లలను తిరిగి తీసుకొనుటకు లేవిస్ ఇంటికి వెళ్లినప్పుడు మొదట మేము వారి ఇంటిని చూడగానే ఆ ఇంటిపైన ప్రేమలోపడ్డాము. వారు ఆ ఇంటిని 150 సంవత్సరాల క్రితం కొన్నారు. వారు ఆ ఇంటిని పునరుద్ధీకరించుట మరియు నవీకరణ చేయు పనిలో ఉన్నారు. మేము ఆ ఇంటిలో నడుస్తూ, వారు సాధించిన వాటిని చూస్తూ, వారి భవిష్యత్ ప్రణాళికలను వింటూ ఆనందించాము. డోరిస్ చెప్పినది విన్నదాన్ని బట్టి, ఆ గృహ నవీకరణమనేది నిజంగా ప్రేమతో కూడిన శ్రమ అయివుందని మేము చెప్పగలము. అది చాలా ఎక్కువ శ్రమ మరియు ప్రేమతో కూడిన ప్రయాసయని నేను అంచనా వేయగలను. ఏ నవీకరణ ప్రణాళిక పని అయినా ఈ విధంగా కనిపించవలసినదైయున్నది.

మనము యాకోబు పత్రికను చదువుటను ముగించబోవుచుండగా, యాకోబు తప్పిపోయిన వారిని పునరుద్ధరించుటను గూర్చిన విషయంతో ముగించుట మనము చూడగలము. విశ్వాసమనేది ఏ విధంగా మన జీవితంలో మార్పును తేగలదో యాకోబు మాట్లాడుచున్నాడు (మన శ్రమలను గూర్చి, నాలుక ఉపయోగం, వినుట, మరియు దేవుని చిత్తమును చేయుట, మన పొరుగు వానిని ప్రేమించుట మొదలగు వాటిని గూర్చిన సత్యమును ఉపదేశిస్తూ). యాకోబు విశ్వాసము మన జీవితంలో తీసుకొని రాగలగిన మార్పును గూర్చి మాట్లాడుచున్నాడు. తన పత్రిక ముగింపులో యాకోబు విద్యాసంబంధమైన విశ్లేషణ ఇవ్వటంలేదు కానీ, ఆయన క్రియలను కోరుకొనుచున్నాడు మరియు దానికై పిలుపు నిచ్చుచున్నాడు. ఎవరైతే సువార్త సత్యము నుండి మరియు తమ బాధ్యతలను నెరవేర్చుట నుండి తప్పిపోయారో వారిని తిరిగి సరియైన మార్గమునకు తీసుకొని రావలసినవారమైయున్నాము.

క్రైస్తవులు తప్పిపోగలరని బైబిల్ స్పష్టంగా బోధించుచున్నది. ఇక్కడ ఒకడు క్రైస్తవుడైనాడు కాబట్టి అతనిని సాతాను విడిచిపెట్టిందని అర్థమును ఇచ్చుట లేదు. ఏదైతేనేం, అపవాది మనలను నాశనము చేయ ఉద్దేశము కలిగినవాడు (1 పేతురు 5:8). ఎవరైతే విశ్వాసమును త్యజించి మరియు సువార్త కృపనుండి వైదొలగారో వారి కొరకు మహా విపత్తు ఎదురుచూస్తుంది (2 పేతురు 2:20, 21; హెబ్రీయులకు 10:26, 27).

ఈ ప్రత్యేకమైన సమస్యపై చాలినంత శ్రద్ధ చూపబడుటలేదు. మన ప్రసంగ వేదికలు హెచ్చరికలతో మ్రోగుతూ మరియు ప్రతి నూతన క్రైస్తవుడు విశ్వాసమందు ఉపదేశించబడి హెచ్చరించబడాలేమో. బలహీనులను గూర్చి, లోక సంబంధులను గూర్చి, మరియు

అవిధేయుల కొరకు కేవలము మనఃపూర్వకమైన ప్రార్థన చేయుటయే కాదుకానీ, తప్పిపోయిన ప్రతి సహోదరుని సమీపించి వారిని పునరుద్ధరించుటకు కావలసిన ప్రతి ప్రయత్నము చేయవలెను.

లేవిస్ యొక్క గృహము పునఃస్థాపించు విషయంలో చూపబడినట్టే, ఒక సహోదరుని పునరుద్ధరించుట కూడ ప్రేమతో కూడిన శ్రమయైయుండవలెను. దీనికి కూడ చాలా ఎక్కువైన ప్రేమ మరియు శ్రమ అవసరముంది. యాకోబు పత్రిక యొక్క చివరి రెండు వచనాలను చూచి, తప్పిపోయిన పరిశుద్ధుల యెడల మనమేమి చేయవలెనని యాకోబు చెప్పుచున్నాడో చూద్దాము.

## సాధ్యత: "మీలో ఎవడైనను ..." (5:19)

సత్యమనునది జీవముకలది. ఇది మన మనస్సులను పట్టుకొనినప్పుడు మన జీవితాలను మార్చివేస్తుంది. సత్యమును గూర్చిన మన జ్ఞానము వాస్తవాలను వక్కాణించుట కంటె అధికమైనదని యాకోబు చెప్పుచున్నాడు, అట్టిది మన జీవన విధానంచే ఋజువు చేయబడాలి. ఉదాహరణకు, నీవు విశ్వాసము కలిగియుండినట్టయితే, కష్టకాలమునందు సందేహపడవు, మరియు అంతేకాక అవసరములో ఉన్నవారిని ఆదరిస్తావు; మరియు పీడింపబడినప్పుడు కూడ నీవు ఓపిక కలిగియుంటావు. మరియు "తప్పిపోయిన" వారిని, మార్గము నుండి "వైదొలగిన" వారిని నీవు గుర్తించెదవు. ఎందుకంటే వారి జీవితాలు వారు నమ్ముచున్నామని చెప్పిన సత్యమును అనుసరించియుండవు.

కాబట్టి యాకోబు, దేవుని యొద్ద నుండి వైదొలగిన క్రైస్తవుల స్వభావమును "దారి తప్పిన" అను ఒక ఆసక్తికరమైన మాటచేత వివరించుచున్నాడు. ఆ పదము యొక్క అర్థము "తప్పులోపడుట" లేదా తప్పిపోవుట. గొర్రె తన మంద మరియు కాపరి యొద్ద నుండి తప్పిపోవుటను వివరించుటకు మత్తయి ఈ పదాన్ని ఉపయోగించాడు (మత్తయి 18:12). క్రైస్తవులు ఆమె లేక అతను దేవుడు నియమించిన విశ్వాసపు మార్గము వదలి వారికి నచ్చిన మార్గమును ఎంచుకొనుటను గూర్చి యాకోబు చిత్రీకరించుచున్నాడు.

దేవుని పిల్లలు తప్పిపోవుటకు గల సాధ్యతను నిరూపించుటకు ఒకడు వాక్యమును చదువుటలో లోతుగా వెళ్ళవలసిన అవసరం లేదు. అబ్రాహాము, విశ్వాసపు వీరుడు, ఐగుప్తీయుడుతో శారా తన సహోదరియని అబద్ధమాడినప్పుడు, అబ్రాహాము తనకు అప్పగింపబడిన దాని నుండి తప్పిపోయాడు (ఆదికాండము 12:9). దావీదు, దేవుని హృదయానుసారుడైన మనుష్యుడు, దేవుని విషయంలో మనుష్యులకు ఆదర్శంగా ఉండవలసినవాడైయుండి, ఒక స్త్రీ కొరకు తప్పిపోయి, వేరొకని భార్యతో వ్యభిచారము చేసాడు (2 సమూయేలు 11:2-5). పేతురు, ప్రభువు యొక్క సన్నిహిత శిష్యుడు కీలకమైన పరిస్థితులలో ప్రభువును తిరస్కరించాడు (మత్తయి 26:69-74).

## బాధ్యత: "పాపిని వాని మార్గము నుండి మళ్లించువాడు ..." (5:20)

క్రైస్తవ్యమనగా "ఒంటరి సాయుధులు" వంటివారని, మనము అపవాదికి వ్యతిరేకముగా చేయు పోరాటములో ఒకరికొకరు అవసరం లేదన్నట్టుగా అనేకులు ఆలోచించుచున్నట్టుగా కనిపించుచున్నది. సత్యమునకు దూరముగా ఏది ఉండదు. మనము ఒకరికొకరు

అవసరమున్నాము. నేనుకాదు, నీవుకాదు, అది మనము అన్నట్టుగా ఉండవలెను! మనము ఒకరికొకరము ఆత్మీయ బాధ్యతలను కలిగియున్నాము. ఈ వాక్యభాగములోను మరియు ఇతర (గలతీయులకు 6:1; హెబ్రీయులకు 10:24) వాక్యభాగాలలోను అదే బాధ్యత జ్ఞాపకం చేయబడింది.

మనము క్రైస్తవ్యమును గూర్చి తప్ప మరే ఇతర విషయాలనైననూ ఒకరితో ఒకరము మాట్లాడుకొనుటకు సౌఖ్యము కలిగియుందము. ఫుట్‌బాల్‌ను గూర్చి మాట్లాడగలము, వేటాడుట, చేపలవేట, కార్లు మరియు ఎద్దులను గూర్చి మాట్లాడుతాము కానీ వాస్తవముగా ప్రాముఖ్యత గల అంశాలను ఒకరితోఒకరము మాట్లాడుటకు మాత్రము సాహసించనివారముగా ఉంటాము. ఇది నిజమనడానికి ఒకటి రెండు కారణాలు కలవు. మొదటిది, మనము మన క్రైస్తవ్యంతో పోరాడుతూ ఉండవచ్చు, ఎంతగా అంటే మన ఆత్మీయతను గూర్చి మనము ఇతరులతో కూడ మాట్లాడటానికి సౌఖ్యములేనంతగా పోరాడుతూ ఉంటాము. లేదా అతని కంటే నేనే మంచిగా ఉన్నారని వారనుకుంటారనే భయం. బహుశ, మనం చాలాసార్లు అది మన పనికాదన్నట్టుగా ఆలోచిస్తూ వుంటాము. దాని ఫలితముగా సహోదరి మరియు సహోదరులు "సత్యము నుండి వైదొలుగుదురు" మనమెప్పుడూ వారి ఆత్మీయ జీవితములు మరియు పరిస్థితుల గూర్చి వారితో మాట్లాడము.

మనము వారిని "మళ్లించి" తప్పుత్రోవలనుండి వారి "వెనుకకు మళ్ళించే" బాధ్యతను కలిగియున్నాము. ఇది చాలా కష్టమైనది. ఎందుకంటే, తప్పిపోయిన వారిని వెనుకకు మళ్లించడం తంత్రముచే లేదా అతనిని వెనుకకు "ఈడ్చుట" వలన జరుగదు. ఒక వ్యక్తి తనకు ఇష్టము కానిది చేయుటకు చివరకు దేవుడు కూడ బలవంతపెట్టడనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. దీనిని చేయుటకు యాకోబు మనకేమి ఎక్కువ సంగతులను బోధించుటలేదుగాని, అట్టిది మనము చేయవలెనని ఆశించుచున్నాడు. పౌలు వద్దనుండి శక్తివంతమైన మార్గం సూచించబడింది: "సహోదరులారా, ఒకడు ఏ తప్పిదములోనైనను చిక్కుకొనినయెడల ఆత్మసంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు, సాత్వికమైన మనస్సుతో అట్టివానిని మంచి దారికి తీసుకొని రావలెను" (గలతీయులకు 6:1). ఇది వెర్రితనముగా వెర్రివారు పరుగెత్తి తొందరపడి చేయుటకు సమయం కాదు. కోపముతో కూడిన తాళలేని ఆత్మను కలిగియుండుటకు సమయంకాదు. ఒక సహోదరుడు "తప్పిపోయినప్పుడు" మనము పైన చెప్పిన విధముగా ఉండలేము ఎందుకనగా త్రోవతప్పిపోయిన వారు జగడమునకు పిలిచినవాడుగా, లేదా తిరుగుబాటు చేయువాడుగా కనిపించవచ్చు, కానీ బహుశ అంతరంగమున అతడు గాయపడినవాడుగా లేదా విరిగిన హృదయము గలిగినవాడిగా యుండవచ్చు.

ఎప్పుడైననూ యేసు ప్రజలతో వ్యవహరించినట్టు మనము కూడ ప్రజలతో వ్యవహరించవలసిన అవసరం వచ్చియుందంటే, దానికి సమయం యిప్పుడే. మనము కూడ అదే విధంగా వ్యవహరించవలసినవారమైయున్నాము. మనకు సువార్త కావాలి, మరియు పౌలు పేతురుతో ఏ విధంగానైతే ప్రేమతో, జాలితో, సవాలు చేసినట్టుగా వ్యవహరించాడో మనం ఆ విధంగా ప్రేమతో వ్యవహరించడం నేర్చుకోవలసినవారమైయున్నాము. తప్పిపోయిన వారి యెడల కూడ మనము అదే విధంగా ప్రేమతో, జాలితో, క్రీస్తు ప్రేమతో వ్యవహరించవలసినవారమైయున్నాము. తరచూ మనము కఠినముగా, తీర్పు తీర్చునట్టుగా

ఉంటాము, కానీ క్రీస్తు ఆత్మ అటువంటిదై లేదు.

### సంభవనీయత: "... ఒక ఆత్మను రక్షించును" (5:20)

తప్పిపోయిన వారిని వెనుకకు మళ్ళించుట ద్వారా వారి యొక్క ఆత్మ మరణము నుండి రక్షించబడును. క్రొత్త నిబంధనయందు "మరణము" అనునది జీవితమునకు ఏంచేయునో వివరించబడింది. పాపము దేవునితో గల సహవాసమును తెంచివేయును. తప్పుచేసిన దేవుని పిల్లలు పాపముచేత పట్టిపీడింపబడినవారై మరణమనే శిక్షావిధి క్రిందయున్నారు (రోమీయులకు 6:23; హెబ్రీయులకు 10:26, 27). ఒకడు పునరుద్ధరించబడుటకు ఆ వ్యక్తి దేవునినుండి అన్యాక్రాంతత్వమైన (దేవునికి అన్యజనులైన) స్థితినుండి రక్షింపబడవలెను.

తప్పిపోయిన క్రైస్తవులు భయపడవలసిన అవసరంలేదు: దేవుడతనిని తిరిగి తన సహవాసములోనికి ఆహ్వానించును మరియు తన పాపములను క్షమించును. పాపక్షమాపణకు ఫలితంగా రెండు దీవెనలను తెచ్చును. మొదటిది, అనేకమైన పాపములు కప్పివేయబడును. రెండవది, మారుమనస్సుకై ఒకడు తిరుగుట (లేదా తప్పిపోయిన వారిని వెనుకకు తెచ్చుట) రక్షణ లేదా పాపక్షమాపణను సాధించిపెట్టును మరియు ఒక సహోదరిని తిరిగి సంపాదించిన వానికి ప్రతిఫలమిచ్చును (చూడు యెహెజ్కేలు 33:9).

### ముగింపు

డాన్ ఇంటికిని మరియు డోరిస్ లేవిస్ 150 సంవత్సరాల నుండి ఎటువంటి శ్రద్ధచూపని ఇంటికి గల వ్యత్యాసమేమిటి? ఎక్కువపని మరియు ఎక్కువ ప్రేమ. ఆ ఇల్లు రూపాంతరము అనుభవించింది.

సత్యము నుండి తొలగిపోయి, తిరిగి మరల మార్గమునకు తేబడని క్రైస్తవునికి మరియు ఒకని చేత తప్పుమార్గమునుండి మళ్లించబడిన క్రైస్తవునికి మధ్య వ్యత్యాసము అటువంటిదైయున్నది. ఒకడు అతని ఆత్మను గూర్చి జాగ్రత్త వహించాడు కాబట్టి మార్పు చోటుచేసుకుంటుంది.